## క్లుప్తంగా

### దుస్తుల పంపిణీ



మరికల్: మండల కేంద్రంలో ఈ నెల 11న నిర్వహించే ఆర్ఎస్ఎస్ ర్యాలీకి విజేత బుక్ సెంటర్ మంగళవారం వారు దుస్తులు అందజేశారు. ర్యాలీలో పాల్గొనే వారు తెల్లచొక్కా, కాకి ప్యాంట్, బెల్ట్, నల్ల టోపీ, దండ తీసుకోవాలని నిర్వాహకులు రమేష్, నరేష్‌గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో చెన్నయ్య, ముకుందరెడ్డి, సింహచలం, చైతన్య, ఎల్లప్ప పాల్గొన్నారు.

### క్రీడాకారుడికి సన్మానం



ఊట్కూరు: జాతీయ స్థాయి ఖోఖో పోటీలో పాల్గొన్న విద్యార్థి రాఘవేందర్‌కు ఓబులాపూర్‌లోని పంచాయతీ వద్ద మంగళవారం గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. గ్రామానికి చెందిన తిమ్మయ్య కుమారుడు రాఘవేందర్ దామర్‌గిద్ద బాలుర సాంఘిక సంక్షేమ పాఠశాలలో ఎనిమిదోతరగతి చదువుతున్నాడు. రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో మహబూబ్‌నగర్ జిల్లా ప్రాతినిత్యం వహించి జాతీయస్థాయి ఖోఖో జట్టుకు ఎంపికయ్యాడు. ఆయనను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.

### జాతీయస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు ఎంపిక

మక్తల్: పట్టణంలోని లిటిల్ ఎంజిల్ పాఠశాలకు చెందిన మహ్మద్ పరహన్, దివ్య షూటింగ్‌బాల్ క్రీడలో జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు జిల్లా కన్వీనర్ విశ్రాంతి పీఈటీ బి.గోపాలం మంగళవారం విలేకరులకు తెలిపారు. వచ్చే నెల 27న నుంచి 30 వరకు బీహర్‌లో బుద్ధగురులో జరిగే 43వ జాతీయ షూటింగ్ బాల్ క్రీడల్లో పాల్గొంటారన్నారు. ఈ మేరకు..క్రీడకారుడని ప్రిన్సిపాల్ మైబోలి, కరస్పాండెంట్ జగదీష్, పీఈటీలు దామోదర్ అభినందించారు.

### ఉపాధ్యాయులుగా ఎంపికైన సీఆర్పీలు

నర్వ: జిల్లాలోని ఆయా మండలాల్లో పని చేస్తున్న సీఆర్పీలు ఇద్దరు డీఎస్సీలో స్కూల్ అసిస్టెంట్‌లుగా ఎంపికై య్యారు. ఇందులో మండల క్లస్టర్ రిసోర్స్‌పర్సన్ రోజా, మాగనూర్ మండలం గుడెబల్లూరు క్లస్టర్ రిసోర్స్‌పర్సన్ రమేష్‌గౌడ్ ఇద్దరు స్కూల్‌అసిస్టెంట్స్ పోస్టులకు ఎంపికయ్యారు. తిరిగి ఉపాధ్యాయ వృత్తిలోకే ఎంపికకావడంతో వీరికి ఏఎంఓ విద్యాసాగర్, ఆయా మండలాల ఎంపీఓలు అభినందనలు తెలిపారు.

### ఇసుక ట్రాక్టర్ పట్టివేత




నర్వ: అక్రమంగా ఎలాంటి అనుమతి లేకుండా ట్రాక్టర్‌లో ఇసుకను తరలిస్తుండగా పోలీస్‌లు సోమవారం అర్ధరాత్రి పట్టుకున్నారు. మండలంలోని జెక్కర్‌పల్లి, పెద్దకడ్మూర్‌లకు అల్లిపూర్ వాగునుంచి ఎలాంటి అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్నారు. ఈ క్రమంలో పెట్రోలింగ్ చేపట్టిన పోలీస్‌లకు అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకుని ఆరాతీయగా ఎలాంటి అనుమతులు లేవని తెలిసి ట్రాక్టర్ యజమాని ఆత్మకూర్ మండలం పిన్నంచర్ల గ్రామానికి చెందిన శంకర్‌కు చెందిన ట్రాక్టర్ ఇసుకతోపాటు పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు ఎస్ఐ కురుమయ్య తెలిపారు. కేసున మోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

### హైమాస్ట్ లైట్ల ప్రారంభం

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: స్థానిక 37వ వార్డు పరిధిలోని సద్దలగుండులో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను మంగళవారం రాత్రి మున్సిపల్ చైర్మన్ ఎ.ఆనంద్‌కుమార్‌గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ స్వప్న, కాంగ్రెస్ నాయకులు సిరాజ్‌ఖాద్రీ, లక్ష్మణ్‌యాదవ్, రఘు, చారి, శ్యామ్, రాజుతో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు.





మక్తల్ వాసవీమాత ఆలయంలో..



మరికల్ మండలం ఎలిగండ్లలో..



దామరగిద్దలో శాకాంబరిగా..



నారాయణపేటలో అమ్మవారి పూజల్లో పాల్గొన్న మహిళలు



నారాయణపేట మండలం కోటకొండలో శాకాంబరి దేవిగా..



బిజ్వార్‌లో భజనలతో భక్తులు

# పూజలందుకుంటున్న అమ్మవార్లు

సాక్షి, నెట్‌వర్క్: దేవీశరన్నవరాత్రులను పురస్కరించుకొని మంగళవారం జిల్లాలోని వివిధ ఆలయాల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలు కుంకుమార్చన చేశారు.

■ దామరగిద్ద మండల కేంద్రంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో శాంకాంబరి దేవిగా దర్శనిమ్చారు. అనంతరం బతుకమ్మ ఆట పాటలతో అమ్మవారిని కొలిచారు. కార్యక్రమంలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

**అమ్మవారి పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే**

మండలంలోని వత్తుగుండ్ల గ్రామంలోని స్థానికులు నిర్వహించిన దుర్గామాత పూజల్లో ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

■ మరికల్‌లోని ఆయా గ్రామాల్లో అమ్మవారు మహాలక్ష్మి దేవి అవతరంలో భక్తులకు దర్శినమిచారు. పెద్దచింతకుంటలో రూ.11,11,111 లక్షలతో అలంకరణ చేసి పూజలు చేశారు.

■ ఊట్కూరులోని భవాని మందిర్‌లో ధనలక్ష్మీ దేవిగా అమ్మవారు భక్తులకు దర్శనఇచ్చారు. బిజ్వార్‌లోని అంభత్రయ క్షేత్రంలో ఆదిత్యపరాశ్రీ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేపట్టారు. కుంకుమార్చన, తులసి అర్చన, భజనలు, అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

■ ధన్వాడలోని ఆయా గ్రామాల్లో భక్తులు మండపాల వద్ద లక్ష్మిదేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే మారుతినగర్‌లో ఏర్పాటు చేసిన అమ్మవారి వద్ద కుంకుమార్చన నిర్వహించారు.

■ మక్తల్ పట్టణంలో వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారిని 19,19119 రూపాయలతో అలంకరణ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.



ధన్వాడ మండలం మారుతినగర్‌లో కుంకుమార్చన చేస్తున్న భక్తులు



దామరగిద్దలో అమ్మవారి పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పర్ణికా రెడ్డి



మరికల్ పెద్దచింతకుంటలో



ధన్వాడలో అంబాభవానీ ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

### బాలకార్మికులకు అవగాహన

ఊట్కూరు: మండలంలోని గ్రామ శివారులో మంగళవారం బాలకార్మికులకు జిల్లా బాలల సంరక్షణ కమిటీ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ మేరకు.. వివిధ గ్రామాల నుంచి ఆటోలలో, ప్రైవేట్ వాహనాలలో పత్తి తీసేందుకు తల్లిదండ్రులతోపాటు పిల్లలకు వాహనాలను నిలిపివేసి కౌన్సిలింగ్ ఇచ్చారు. దసరా సెలవులలో తల్లిదండ్రులు పిల్లలను పనులకు తీసుకెళ్లకుండా ఉపాధ్యాయులు ఇచ్చిన ప్రాజెక్ట్ పనులను పూర్తి చేయించాలని సూచించారు. పరిమితికి మించి వాహనాలలో కూలీలను ఎక్కించొద్దని డ్రైవర్‌లకు సూచించారు. ఈకార్యక్రమంలో శ్రావణ్, సుజాత, పోలీస్ సిబ్బంది చెన్నరాయుడు, బషీర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

### తాయమ్మవ్వకు ప్రత్యేక పూజలు



మాగనూర్: మండలంలోని అచ్చంపేట సమీపంలో తాయమ్మవ్వ అమ్మవారికి భక్తులు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ మేరకు.. భక్తులు మాట్లాడుతూ.. అమ్మవారు భక్తుల కోరిన కోరికలు తీర్చే దేవతగా ఇక్కడ భక్తులు నమ్ముతారని అన్నారు.

### ఘనంగా బోనాల పండగ



నర్వ: మండలంలోన ఉందేకోడ్‌లో మంగళవారం ధనలక్ష్మీ అమ్మవారి ఆలయంలో బోనాల పండగ ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు.. ఆలయంలో అమ్మవారికి బోనాలతో మహిళలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అమ్మవారిని దర్శించుకోగా ఆయనను గ్రామస్తులు శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమానికి కృషి

● ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

ఊట్కూరు: పేదల సంక్షేమానికి ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. మంగళవారం స్థానిక రైతు వేదిక భవనంలో కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కులను దాదాపు 151మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో భాగంగా ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు పర్చడం సంతోషకరంగా ఉందని అన్నారు. తహసీల్దార్ రవి, సూర్యప్రకాష్‌రెడ్డి, నాయకులు యజ్ఞేశ్వర్‌రెడ్డి, విష్ణుమూర్తిగౌడ్, అశోక్ కుమార్, మోహన్‌రెడ్డి, రవికుమార్ పాల్గొన్నారు.

కృష్ణా: మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం కల్యాణ లక్ష్మిచెక్కులను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పంపిణీ చేశారు.ఈ మేరకు.. ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ దయాకర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మాగనూర్: మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి దాదాపు 70 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులతోపాటు ఆరు సీఎంఆర్ చెక్కుల అందజేశారు. అలాగే మండలంలోని నేరడగం గ్రామానికి చెందిన తుంకూర్ బస్వరాజ్ కుమారుడు రాకేష్‌గౌడ్ ఇటీవల విద్యుదాఘాతానికి గురై మృతిచెందాడు. వారిది పేదకుటుంబం కావడంతో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి చొరవతో విద్యుత్‌శాఖ వారి నుంచి రూ. 5లక్షల చెక్కును మంగళవారం ఎమ్మెల్యే నివాసంలో బాధిత కుటుంబానికి అందజేశారు. ఆయా కార్యక్రమంలో ఇన్‌చార్జి తహసీల్దార్ సురేష్‌కుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్, ఆర్ఐ శ్రీశైలం, కాంగ్రెస్ నాయకులు శివరాంరెడ్డి, వడ్వాట్ రవీందర్, రాఘవరెడ్డి అశోక్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

**నేడు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ**

నర్వ: నేడు కల్యాణలక్ష్మి, షాదిముభారక్, చెక్కుల పంపిణీ కార్యక్రమం మండలంలోని నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీసం చెన్నయ్య సాగర్ తెలిపారు. ఉదయం 10 గంటలకు స్థానిక రైతువేదికలో నిర్వహించే ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి హాజరవుతున్నారు. ఈ కార్యక్రమానికి లబ్ధిదారులతో పాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.



కృష్ణాలో కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

## ఉపాధిహామీ పనులపై గ్రామసభ

మాగనూర్: మండలంలోని 2023-04కి గాను ఉపాధిహామీ పనులపై సామాజిక తనిఖీ బృందం వారు అడవిసత్యారం, అమ్మపల్లి, మాగనూర్, వడ్వాట్, కొత్తపల్లి, నేరడగం, ఉజ్జెల్లి పంచాయతీలలో తనిఖీ నిర్వహించిన పనులపై గ్రామ సభలు నిర్వహించినట్లు ఇన్‌చార్జి ఏపీఓ హర్షవర్దన్ తెలిపారు. సామాజిక తనిఖీ బృందం పనులను పర్యవేక్షణ చేస్తూ కూలీలకు చెల్లింపులు, ఉపాధిపనుల పనులపై నమోదు వివరాలను ప్రజలకు తెలియజేశారు. కార్యక్రమంలో నాగిరెడ్డి, ఎస్ఆర్‌పీ మహేష్ తదితరులు పాల్గొన్నారు.



గ్రామసభలో పాల్గొన్న అధికారులు

### అడ్డంకులు లేకుండా నీటి సరఫరా

గండీడ్ : గ్రామాల్లో ఎలాంటి అడ్డకులు లేకుండా నీటి సరఫర చేయాలని మిషన్ భగీరథ ఈఈ పుల్లారెడ్డి అన్నారు. గండీడ్ ఎంపీడీఓ కార్యాలయంలో మంచి నీటి సరఫరా సహాయకుల శిక్షణ ముగింపు కార్యక్రమంలో మాట్లాడారు. సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. మిషన్ భగీరథ ఏఈ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఈఈ పుల్లారెడ్డి

## పరిసరాల శుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం

ఆత్మకూర్: పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని, సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా పంచాయతీ అధికారి, మండల ప్రత్యేకాధికారి బీరం సుబ్బారెడ్డి, తహసీల్దార్ చాంద్‌పాషా, ఎంపీడీఓ సుజాత, ఎంపీఓ శ్రీరాంరెడ్డి తెలిపారు. మంగళవారం డ్రై డే కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని గ్రామాల్లో ముమ్మరంగా పారుశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు.కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది ఉన్నారు.

**ముమ్మరంగా కార్యక్రమాలు..**

ఆత్మకూర్ పట్టణంలోని 7వ వార్డులో కౌన్సిలర్ నాగలక్ష్మీరెడ్డి ఆధ్వర్యంలో డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ గాయత్రి, వైస్‌చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, కమిషనర్ నాగరాజు, స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస్‌లు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. వార్డుల అధికారులు, పురసిబ్బంది ఉన్నారు.

అమరచింత: పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యంగా ఉంటామని ఎంపీడీఓ శ్రీనివాస్ అన్నారు. డ్రై డే కార్యక్రమంలో భాగంగా మండలంలోని పాంరెడ్డిపల్లెలో స్వచ్ఛత కార్యక్రమాలను పరిశీలించారు. అనంతరం గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శితో పాటు పలువురు పాల్గొన్నారు.



పాంరెడ్డిపల్లెలో స్వచ్ఛత పనులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ

### ఏటీఎం అద్దాలు ధ్వంసం



అమరచింత: పట్టణంలోని ఇండియా నెంబర్ 1 ఏటీఎం అద్దాలను గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేశారు. మంగళవారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు ఏటీఎంపై రాళ్లతో దాడి చేసి అక్కడి నుంచి వెళ్లి పోయారు. ఏటీఎంల వద్ద సెక్యూరిటీ గార్డులేక పోవడం, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయక పోవడంతో ఇలాంటి సంఘటన జరిగిందని స్థానికులు తెలిపారు. ఏటీఎం నిర్వహకులు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సురేష్ తెలిపారు.

### ఉద్యమకారులపై కేసులు ఎత్తివేయాలి

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): తెలంగాణ ఉద్యమంలో భాగంగా జరిగిన సకల జనుల సమ్మెలో బస్సులను అడ్డుకున్నారనే నెపంతో 28మంది ఉద్యోగులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని.. తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సాయిలు, ప్రధాన కార్యదర్శి బాల్‌కిషన్, తదితరులు మంగళవారం ఓ ప్రకటనలో కోరారు. 13 సంవత్సరాల క్రితం పెట్టిన కేసులకు సంబంధించి ఇప్పుడు కోర్టులకు హాజరు కావాలని పిలవడం బాధాకరమన్నారు. ఇందులో చాలామంది పదవీ విరమణ పొందారని వారు వృద్ధాప్యంలో ఉన్నారని అలాంటి వారిని ఇప్పుడు కోర్టుల చుట్టూ తిప్పడం బాధాకరమని పేర్కొన్నారు. వెంటనే కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

## మిల్లు యజమానులపై చర్యలు తీసుకోవాలి

మరికల్: పత్తి రైతులను మిలర్లు దొచుకుంటున్నారని బీఆర్ఎస్ నాయకులు తిరుపతయ్య, బసంత్, రామస్వామి అన్నారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ వర్షాల భయంతో రైతులు పత్తిని త్వరగా తీసి మార్కెట్‌కు తీసుకెళ్తే జిన్నింగ్ మిల్లుల యజమానులు తేమశాతం పేరుతో తక్కువ ధరలకు పత్తిని కొనుగోలు చేస్తు రైతులను నట్టెట ముంచుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తేమశాతం పేరుతో క్వింటాల్‌కు రూ. 3వేల నుంచి 4వేల మధ్యన కొనుగోలు చేసి రైతులను దొచుకుంటున్న మిల్లుల యాజమానులపై అధికారులు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనిచో రైతుల పక్షన ఆందోళన చేస్తామన్నారు.

## రామరామరామ ఉయ్యాలో..

● గ్రామాల్లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

ఆత్మకూర్: 'రామ రామ ఉయ్యాలో.. రామనే శ్రీరామ ఉయ్యాలో..' అంటూ మహిళలు బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. మంగళవారం రాత్రి అలిగిన బతుకమ్మలను పూలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. బొడ్డెమ్మలు వేస్తూ ఆడి పాడారు. వాసవిమాత, నీలకంఠేశ్వరుడు, బాలబ్రహ్మేశ్వర ఆలయాల్లో, మండలంలోని గ్రామాల్లో మహిళలు పెద్ద ఎత్తున అట్ల బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. అనంతరం చెరువుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.



ఆత్మకూర్‌లోని వాసవిమాత ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న మహిళలు

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

ఎస్.రాజేందర్ గౌడ్, ACM - 9618066349 టోల్‌ఫ్రీ నెం.: 1800 270 1083
నారాయణపేట జి. వెంకటేష్ గౌడ్ - 96666 52077
మక్తల్ మహేష్ - 83099 46853
కోస్గి బి. రమేష్ - 99486 98552

సాక్షి — పాఠక మహాశయులకు విజ్ఞప్తి

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొంత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు :

యాడ్స్ మేనేజర్ 9951602829 జావిద్ : 90109 62007